125068901E

అన్ని మతములు తనని చూపును - అన్ని మూర్తులు తనవే రూపులు
అన్ని చెంతల తానె యుండగ - అదియెగదరా బ్రహ్మపదము
కన్ను విప్పి చూడరోరన్నా! ఈ సాయిదేవుని
ఎన్నగా ఎందైన కలడన్నా
మున్ను షిరిడి నేడు పర్తి ఉన్నవాడని పేరెగాని
తన్ను భావన చేయు భక్తుల కన్నులందే మెలగునన్నా
కన్నువిప్పి చూడరోనన్నా!

విద్యార్థులారా!

మానవుడు దేనిని సాధించగోరినప్పటికిని ప్రకృతిని ఆశ్రయించవలసి వస్తూంది. ప్రకృతి ఎవరి సొత్తు కాదు. ఇది పరమాత్మ సొత్తు. పరమాత్ముని అనుమతి లేకుండా ఈ ప్రకృతిని ఎవ్వరూ కూడను అనుభవించుటకు వీలుకాదు. ఈ సత్యాన్ని గుర్తించుకొనలేని వ్యక్తులు దీనిని నేను సాధించగలననే ధీమాతో అహంకారముచేత ప్రకృతిలో కొన్ని కార్యములను ప్రారంభిస్తారు. ఇది కేవలము శుద్ధ పొరపాటు. దైవాజ్ఞ లేక దైవ సమ్మతి లేక మానవుడు జగత్తులో ఎట్టి కార్యమును సాధించలేడు. దీనికి రామాయణము చక్కని ఉదాహరణము. రావణుడు గొప్ప తపశ్శక్తి కలవాడు. సమస్త విద్యలు నేర్చినవాడు. ఇతను పరమ భక్తుడు. అయినప్పటికిని ప్రకృతిని ఆరాధన చేస్తూ పరమాత్మయైన శ్రీరామచంద్రుని విస్మరిస్తూ వచ్చాడు. ప్రకృతిస్వరూపమైన సీతను మాత్రమే ఆశించి సీతాపతియైన రాముని మాత్రము ఆశించలేకపోయాడు. ఆమెను సాధించే నిమిత్తమై అనేక రకములైన ప్రయత్నములు చేశాడు. కడపటికి ఏ గతి పట్టెను? పరమాత్మను విస్మరించి ప్రకృతిని ఆశించి మానవశక్తిపైన ఆధారపడి తన ధీశక్తిని పురస్కరించుకొని ప్రకృతిని సాధించ పూనుకున్న రావణుని గతి యేమైనది? తాను పతనమైపోవటమే కాకుండా తన వంశమును తన రాజ్యమును పతనము గావించుకున్నాడు.

ఇక్కడ మన దేహమే ప్రకృతి. ప్రాణమే పరమాత్మ. ప్రాణమును విస్మరించి దేహమును ప్రధానమని భావించే వెఱ్ఱివాడు యీ లోకమునందెవ్వరైనా కలరా? ప్రాణము లేకపోతే ఈ దేహమును ఎవరు గౌరవించగలరు? ఎవరు ప్రేమించగలరు? ఎవరు అనుభవించగలరు? పోనీ యీ దేహమునందున్న సమస్త శక్తులే నా ప్రధానమైన ఆధారములు అని విశ్వసించి తన దేహమునందు యే అంగము చెడినప్పటికిని ఆ అంగమును సరిచేసుకో గలుగుతున్నాడా? ఈ ప్రకృతి అనే దేహము తన స్వాధీనమునందుండినట్లైన యీ అంగములను తాను సరిదిద్దుకొనగలుగుతున్నాడా? లేదు లేదు. ఇది అసాధ్యము. అన్నింటికిని

భగవంతుడే ఆధారము. జగత్తునందు మనము అనుభవించే ఫలితములుగాని, అనుభవించే కష్టసుఖములుగాని, ఆనందించే సుఖసంతోషములుగాని భగవదనుగ్రహ వరప్రసాదముచే అందుకొన్నవే గాని తాను సాధించినవి కాదు. కాని మానవుడు తాను సాధిస్తున్నానని తాను జయిస్తున్నానని, తాను యిన్ని విధములుగా పోషించుచున్నానని గర్వపడుతున్నాడు. ఈ గర్వమే అపజయమునకు మూలకారణము. ఈ గర్వమే అశాంతికి మూలకారణము. ఈ గర్వము నిరాశ నిస్పృహలకు మూలకారణము. కనుక ఒకటి ఆధారమై వున్నదని దానిపైన ఈ జగత్తంతకూడను సంచరించుచున్నదనే విషయాన్ని గుర్తించి వర్తించటం అత్యవసరం.

మీకందరికి తెలిసిన విషయమే. సినిమాలయందు సత్యమైన, నిత్యమైన తెర అనే భగవంతుడుంటాడు. ఈ తెరపైన అనేక బొమ్మలు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రతి మానవుడు వచ్చిపోయే బొమ్మలను మాత్రం గుర్తిస్తున్నాడు. బొమ్మల అనుభూతిని మాత్రమే అనుభవిస్తున్నాడు. కాని ఆ తెరను యేమాత్రము విశ్వసించటం లేదు. తెరను యేమాత్రం గుర్తించటం లేదు. ఈ వచ్చేపోయే బొమ్మలన్నీ తెరను ఆధారం చేసుకొనియే కనుపిస్తున్నాయి. కాని తెర లేకపోతే మనకు కనుపించవు. ఈ బొమ్మలను మాత్రమే విశ్వసిస్తూ పోయినప్పుడు తనకు యే విధమైన అర్థం గోచరిస్తుంది. ఆ విధముగనే యీనాడు మానవుడు భగవంతుని విస్మరించి ప్రకృతినే విశ్వసించి తన జీవితమును గడుపుకోటానికి ప్రయత్నిస్తున్నాడు. ఇది చాలా పొరపాటు. ఆధారమైన దైవత్వమును మనము ఆశ్రయించే ఆధేయమైన ప్రకృతిని అనుభవించాలి.

మానవుడు యీనాడు విశ్వసించవలసినది భగవంతుని తప్ప అన్యము కాదు. భక్తి. భక్తి. భక్తి అనునది ఒక విధమైన డ్రెస్సు కాదు. లేక యిది ఒక విధమైన వేషము కాదు. ఈ వేషములు యీ విధమైన డ్రెస్సులు ప్రాకృతమైనవి. ఈనాడు పెద్దలను దర్శించవలెనన్న, దేవాలయమునకు పోవలెనన్న, యింకా గురువులొస్తున్నారు వారిని స్వాగతించవలెనన్న నూతనమైన డ్రెస్సును ధరిస్తారు. ఏనాడు లేని పట్టు వస్త్రములు ధరించటము, రుద్రాక్షలు వేసుకోటము, విభూతులు పెట్టుకోటము, పెద్దలనాహ్వానించటం కోసమని బజారుకు రావటము, దేవాలయమునకు పోతున్నామంటే చొక్కాలు వదలటము, అంగవస్త్రాన్ని చుట్టటము అదొక ప్రత్యేకమైన పనిగా తాము భావిస్తూ వుంటారు. ఈనాటి సాధకులందరు ఇది భగవంతుని పని, యిది నా పని అనే రీతిగా విభాగములు చేస్తున్నారు. తన యింటి పనులు తన బిడ్డల పనులు, తన ఆఫీసు పనులు, తన వ్యాపార పనులు యివన్నీ నావి. జపము ధ్యానము, పూజ యివన్నీ భగవంతునివి. ఈ విధముగా భక్తులు విభజిస్తూ పోతున్నారు. ఇది సరియైన పద్ధతి అనిపించుకోదు. ఈ వేషమనేది కేవలం భగవంతుని మోసము చేసే వృత్తులు. 'సర్వతః పాణి పాదం' అన్నింటియందు వుండినట్టి దైవత్వానికి యిది నాది అది నది అనే భేదానికి అవకాశమెక్కడుంది? ఇదే విధముగనే యిదొక డ్యూటీ కింద చేరుతున్నది కాని బాధ్యతగా కాని, కర్తవ్యముగా కాని చేరటం లేదు. duty అంటే

యేమిటని కొంత విచారించాలి. ఒక పోలీసు వుంటాడు. అతను తన duty లో పోయేటప్పుడుగాని, అధికారి వచ్చినప్పుడు గాని గవర్నమెంటు నిర్ణయించిన డ్రెస్సు వేసుకుంటాడు. తన డ్యూటీ అయిపోయి ఆఫీసు నుండి ఇంటికి పోయి ఆ డ్రస్సు తీసి ఒక గూటానికి తగిలించి తన బుష్ కోటు, ఫాంటు ధరిస్తాడు. అది ప్రభుత్వము డ్రస్సు. ఇది నా డ్రస్సు అని విభజించుకుంటాడు. ఇది ప్రాకృతమైన ధర్మమునకు సరిగా తోస్తుంది. కాని భగవంతునికి యీవిధమైన మార్పులు కూర్పులు యేమాత్రము చెల్లవు. భగవంతుని దగ్గర సతతం యోగినై నిరంతరము భగవంతుని కర్మనే ఆచరించాలి. నీవు ఆఫీసుకు పోయి నీ పనులు చూసుకో యివి కూడను భగవంతుని పనులుగానే భావించాలి. నీవెక్కడైనా ఒక వ్యాపారమునందు ప్రవేశించు. ఇది కూడను భగవంతుడనుగ్రహించిన పనియే అని భావించు. ఇదే భావాద్వైతము.

దేహములు ఎన్నైనా వుండవచ్చును. ఎన్ని నామములు, ఎన్ని రూపములు, ఎన్ని స్థితిగతులు అనుభవించినప్పటికిని అన్నింటియందు వుండినది శబ్ద స్పర్శ రూప రస గంధమే. అందరియందు వుండిన పంచభూతములు ఒక్కటే. ఈ పంచభూతములే పరమాత్మ అంశములు. ఈ అంశములయందు ఎందుకు యీ విభాగములు చేయటము? కనుకనే యీ భావాద్వైతమునందు మనము చక్కగా క్రియాద్వైతాన్ని కూడను విశ్వసించాలి. క్రియాద్వైతమనగా ఏమిటి? మనము ఏ పనులు చేసినప్పటికిని భగవత్ప్రీత్యర్థంగా అర్పితం గావించటం వలన చేసిన కర్మలన్నీ భావక్రియలే అయిపోతాయి. అద్వైతక్రియ అవుతుంది. వస్త్వద్వైతం. పదార్థాద్వైతం అనేది మూడవది వుంది. పదార్థాద్వైతమనగా ఏమిటి? పదార్థములు చక్కగా విచారించినప్పుడు అన్నింటియందు వున్నది ఒక్కటే అని మనకు తేలిపోతుంది. ఇది ఏమిటి? బట్ట. ఈ బట్ట దేని వలన తయారైంది? దారం వలన తయారైంది. దారం దేనివలన తయారైంది? ప్రత్తి వలన తయారైంది. కాబట్టి ప్రత్తి లేకే దారం లేదు. దారం లేక వస్త్రం లేదు. ఈ మూడు ఒక్కటే. ఇది పదార్థాద్వైతం. దారం వేరు, ప్రత్తి వేరు, వస్త్రం వేరు అని విభజించటం చేతనే మన మనస్సు తబ్బిబ్బైపోతుందాది. సత్యాన్ని గుర్తించుకోలేకుండా పోతుందాది. మనము యీ భావాద్వైతము, పదార్థాద్వైతము, క్రియాద్వైతాన్ని చక్కగా గుర్తించుకున్నప్పుడు మనకు ఏకత్వము గోచరిస్తుంది. ఒక్క తండ్రికి అనేక మంది పిల్లలుంటారు. ఈ పిల్లలకు పెండిండ్లు చేసేటప్పటికి కోడళ్ళు, అల్లుండ్లు వస్తుంటారు. వీరందరు వేరు వేరుగా భావిస్తారు. ఈ భావనలయందు భేదములు మాత్రమే వుంటుండాయి కాని యజమానుడు ఒక్కడే అనే సత్యాన్ని మనం గుర్తించుకోక తప్పదు. భార్యవచ్చి my dear husband అంటుంది. కుమారుడు వస్తాడు father అంటాడు. grand child వస్తాడు grand father అంటాడు. Son in law వస్తాడు father in law అంటాడు. ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుతో, ఒక్కొక్కరు ఒక్కొక్క సంబంధముతో వుచ్చరించినప్పటికి వ్యక్తి ఒకడే కదా! అదే విధముగనే

125068904E

భావాద్వైతమనే దాన్ని మనం ఊహించినప్పుడు అద్వైతత్వమనేది సర్వత్ర వున్నదనే సత్యము మనకర్థమవుతుంది.

రామాయణ తత్వమంతా అద్వైత తత్వంగా నిరూపిస్తూ వచ్చింది. మానవ జీవితంలో సాధించవలసినది ఏమిటి? విసర్జించవలసినది ఏమిటి అనే సత్యాన్ని రామాయణం చక్కగా ప్రబోధిస్తూ వచ్చింది. స్త్రీ పురుషుల ఉపాధి భేదములో తప్ప మానసిక సంబంధమైన పరిస్థితులు యిరువురకు సమానమే. దుఃఖమొస్తే వీరు బాధపడతారు, వారు బాధపడతారు. క్రోధము చేత వీరు ఉగ్రులౌతారు వారు ఉగ్రులౌతారు. ఆకలివేస్తే వీరు తింటారు వారు తింటారు. బాధలు వస్తే వీరు బాధపడతారు, వారు బాధపడతారు. ఇరువురిలో యే విధమైన వ్యత్యాసమున్నది? ఒకరు నిగ్రహించుకోవచ్చు ఒకరు నిగ్రహించుకోలేక పోవచ్చు. నిగ్రహానుగ్రహములు రెండు మనస్సు ప్రతిబింబము లేగాని అన్యము కాదు. కనుక దివ్యత్వాన్ని సమత్వంగా భావించుకోటమే ఆధ్యాత్మికము. వ్యక్తిత్వాన్ని ఆధారం చేసుకొని మానవులు అహంకారంతో మిడిసిపడుతూ వుంటారు. ఇది సరికాదు. ఒకానొక సమయములో పురుషులమే అధికారులమని పురుషులకున్న శక్తి స్త్రీలకు లేవని, పురుషులు అన్నింటియందు ముందంజవేసే వీరులని, ధీరులని, గంభీరులని భావిస్తుంటారు. స్త్రీలు బలహీనులని వారికి అధికారము లేదని, వారు దీనిని సాధించలేరని వారి శక్తి సామర్థ్యములు చాలవని వూహిస్తూ వుంటాము. ఇది కూడ వారి భావములలో భేదము తప్ప అన్యము కాదు.

ఒకయింటికి కొత్తగా అల్లుడు వచ్చాడు. ఆయింటిలో చక్కగా విందును ఆరగించి తాంబూలము వేసుకోటానికి కూర్చున్నారు. అతను మహా తేజోవంతుడని గొప్ప తెలివితేటలు కలవాడని, మహా త్యాగియని అనేకరకములుగా వర్ణించుకుంటూ పోతున్నాడు. ఇంతటి మేధాశక్తి గల్గిన అల్లుడు తనకు లభించాడని మామ కూడను వెర్రివాడై చిల్లువేసుతూ వచ్చాడు. ఈ మేధాశక్తియందు కవిత్వము కూడను తెలుసునని ప్రకటించాడు. తాంబూలమునకు తగిన పదార్థములన్ని తట్టలోనే వున్నాయి. తాంబూలమునకు కావలసినవి ఏమిటి? వక్క, ఆకు, సున్నము యీ మూడు కావాలి. ఇవన్నీ వుండినప్పటికిని తన శక్తి సామర్థ్యముల అహంకారము చేత ఏదో ఒకటి ప్రశ్నించాలని మరదలిని అగౌరవపరచాలని సంకల్పించుకొన్నాడు.

పర్వతశ్రేష్ఠ పుత్రికపతి విరోధి
అన్నపెండ్లాము అత్తనుగన్నతండ్రి
ప్రేమమీరంగ నాతని పెద్దబిడ్డ
సున్న మిప్పుడు తేగదె సన్నుతాంగి

అన్నాడట. దీని అర్థమేమనగా పర్వతశ్రేష్ఠ పుత్రి - పార్వతి. పతి విరోధి అన్నపెండ్లాము అత్తను గన్నతండ్రి. పతి ఎవరు? ఈశ్వరుడు. ఈశ్వరునికి విరోధి - మన్మథుడు. అతని అన్న బ్రహ్మ

ఆయన పెండ్లాము అత్తను గన్న తండ్రి. ఆయన పెండ్లాము సరస్వతి. ఆ సరస్వతి అత్త లక్ష్మి ప్రేమ పరంగ అతని పెద్ద బిడ్డ. ఆమె తండ్రి పేరు సముద్రుడు. ఆయన పెద్ద బిడ్డ పేరు దరిద్రదేవత. కనుక ఓ దరిద్రదేవతా! సున్నము తీసుకొనిరా అన్నాడు. కవిత్వములో ఆమె ఆయనకంటె గొప్ప తెలివితేటలు కల్గిన స్త్రీ. ఆమె లోపలికి పోయి సున్నం తీసుకొని వచ్చింది. చేతిలో పట్టుకుంది బావగారికందించలేదు.

శత పత్రంబుల మిత్రుని
సుతు జంపినవాని బావ సూనుని మామన్
సతతము దాల్చెడు అతని
సుతు వాహన వైరి వైరి సున్నంబిదిగో.

అనిందట ఆయమ్మ. శతపత్రంబుల మిత్రుని. శత పత్రము నగా కమలము. ఆ కమలము మిత్రుడు సూర్యుడు. సూర్యుని చూస్తే కమలము విచ్చుతుంది. సుతుడెవ్వరు? కర్ణుడు కర్ణుని చంపినదెవరు? అర్జునుడు. అతని యొక్క బావ కృష్ణుడు. అతని కుమారుడు మన్మథుడు. అతని మామ చంద్రుడు. చంద్రుని ఎప్పుడూ తలపై పెట్టుకునేవాడు ఈశ్వరుడు అతని కుమారుడెవరు? గణపతి. అతని వాహనమేమిటి? ఎలుక. ఆ ఎలుకకు వైరి ఎవరు పిల్లి. పిల్లికి వైరి ఎవరు? కుక్క. ఓ కుక్కా ఇదిగో సున్నం అనింది. చూశారా. మగవారి అహంకారం యెంతల్లో అణిగిపోయింది. పురుషుడు శక్తి సామర్థ్యములు గల్గిన వ్యక్తిగా మనము అనుభవిస్తున్నాము గాని అంతకంటె శక్తిసామర్థ్యములు కలిగిన స్త్రీలు లేకపోలేదు. ఈ పాటి భేధముల చేత జగత్తునందు స్త్రీ పురుష భేధములు భావించవచ్చునే గాని దైవ తత్త్వమునందు సర్వులు ఒక్కటే. దరిద్రదేవత అని చెప్పనక్కర లేదు చెప్పకుండా వుంటే కుక్కా అని పిలుచుకోనక్కర లేదు. ఇదే విధముగనే మానవుడు ప్రాప్తమైన భావములను అభివృద్ధి పరచుకొని ప్రాకృత చర్యలందే తన జీవితాన్ని వ్యర్థము గావించుకుంటున్నాడు.

విద్యార్థులారా! మనం చదవవచ్చు. గొప్ప గొప్ప డిగ్రీలు సంపాయించవచ్చు. గొప్ప పదవుల నేలవచ్చు. అధిక ధనమును ప్రోగు చేసుకోవచ్చును. ప్రోగు చేసిన ధనమును మనం ఏ రీతిగా దుర్వినియోగం చేస్తున్నాం. దీనిలో దోషమును తప్పించుకోటానికి లేక ప్రమాదములను తప్పించుకోటానికి లేక కొన్నిరకములైన యుక్తులు అత్యవసరం. ఆ యుక్తియే యోగము. అవతారములు రాకపూర్వము యోగమును ముందు పంపి తరువాతనే శక్తి ప్రారంభమవుతుంది. దేవకీదేవికి ఏడవ గర్భము లోపల యోగశక్తిగా బలరాముడు పుట్టాడు. యోగముకంటె పూర్వమే మాయాశక్తి పుట్టింది. మాయ ముందు ప్రయాణమవుతుంది. తదుపరి యోగశక్తి వస్తుంది. మాయాశక్తి ప్రపంచమును జగమంతుని మరపించే నిమిత్తము ముందు ప్రవేశిస్తుంది. యోగ శక్తి దివ్యశక్తికి సహాయకారిగా నిలుస్తుంది. తదుపరి అష్టమ గర్భమునందు కృష్ణుడు జన్మించాడు. కనుకనే

యుక్తి కూడను ఒక యోగమే అన్నారు. ఆ యోగమును అర్థము చేసుకునే శక్తి సామర్థ్యములు వ్యక్తికి వుండాలి. ఈనాటి మానవులు యీ శక్తి సామర్థ్యములంతా కేవలము ఒక విభిన్నమైన డాబికముగా ఒక ప్రదర్శనగా పాటిస్తూ వస్తున్నారు. ఆడంబరముతో మనము యుక్తిని ప్రవేశ పెట్టకూడదు. సమయ సందర్భానుసారంగా యుక్తిని ప్రవేశపెట్టాలి. దేశకాల పరిస్థితుల ప్రభావాన్ని పురస్కరించుకొని యీ యుక్తిని ప్రవేశపెట్టాలి. లేకపోతే యీ యుక్తి హాస్యాస్పదంగా రూపొందుతుంది.

గురునానక్ ఒకానొక సమయములోపల హృషీకేశ్‌కి పోయాడు. అక్కడ నుంచి అందరూ బదరీ వెడుతుంటే తాను కూడా వెళ్లాడు. మన భారతీయులలో వుండిన బలహీనత ఒకటిటే. బదరిలో తల్లి తండ్రులకు గాని పెద్దలకు గాని పిండం పెడితే యింక వారికి జన్మ వుండదని విశ్వాసం. అక్కడ పండాలందరు పీక్కుతింటూరు. వాళ్లే పెద్ద పేనుసులుగా వుంటారు. వెళ్లిన వారినందరిని డబ్బు డబ్బు అని పీడిస్తూ వుంటారు. ఒక ఘుండ మీద కూర్చొని అందరికి పిండాలు పెట్టిస్తున్నారు పండాలు. ఇక్కడ పెట్టిన పిండము స్వర్గములోనో నరకములోనో వుండిన వారికందరికి చేరుతుందని వారి బోధలు. నది ప్రక్కనే పిండాలు పెడుతుంటే ఈ గురునానక్ అక్కడ నీళ్లలో పోయి దిగాడు. తూర్పువైపున తిరిగాడు. నీరు పూరికే చల్లుతున్నాడు. ఈ పండాలంతా చూచారు. ఏమిటి యీ పిచ్చివాడు. నదిలో వున్న నీరంతా గట్టుకు చల్లేస్తున్నాడే. అని అందరు నవ్వుతున్నారు. హాస్యాస్పదంగా చూస్తున్నారు. వీరు హాస్యం చేసే కొలది అతను మరింత వేగంగా నీళ్లు చల్లుతూ వచ్చారు. నీళ్లపై కూడా చల్లాడు. ఆ పండాలంతా వచ్చి కోపంతో పిచ్చివాడా! ఎక్కడికి నీళ్లు చల్లుతున్నావన్నారు. మా పంజాబు లోపల మోగ అనే గ్రామములో మరొక మామిడి తోట వుంటుంటూది. ఆ మామిడి తోటకు నీళ్లు చల్లుతున్నావన్నారు. పిచ్చివాడా! ఉండేది బదరీలోపల. అలకనది నీళ్లు యిక్కడ వుంటున్నాయి. అక్కడ మోగ పంజాబులో వుండే తోటకు నీళ్లెల్లా చేరతాయి. అన్నారు. ఎక్కడో ఏ లోకములో వున్న తల్లి తండ్రులకు యిక్కడ పెట్టిన పిండాలు చేరుతుంటే నేనిక్కడ చల్లిన నీరు మోగాకు ఎందుకు చేరకూడదు? అన్నాడు. ఇది వాళ్ల బుద్ధిని కదిలించే యుక్తులు అవి.

రామకృష్ణుడు కూడను అంతే చేశాడు. అనగా తెనాలి రామకృష్ణుడు పరమహంస రామకృష్ణుడు కాదు. పరమహంస రామకృష్ణుడు అమాయకుడు పాపం. ఒట్టి ప్రేమ తప్ప ఏమి లేదు. కృష్ణా కృష్ణా కృష్ణా ఈ కృష్ణుడు యే రీతిగా నాకు చిక్కుతాడు. ఏ రీతిగా పట్టుబడతాడు. అనేయిది తప్ప యింక యే కుయుక్తులు అతనికి తెలియవు పాపం. ఈ యుక్తులు కుయుక్తులు విద్వాంసులకే బాగా తెలుసు. అతనికి విద్యలు రావు. ఒకానొక సమయంలో విద్వాంసుడైన వివేకానందునితో నేనింటికి పోవాలన్నాడు. ఈ పొద్దు పెన్సిల్ తీసుకొనే దినము అన్నాడు. ఏమిటి? పెన్సిల్ తీసుకునే దినమేమిటి! అన్నాడు వివేకానంద. నేను ఉద్యోగము చేసిందానికి రిటైరైన తరువాత కొంచెం యిస్తుంటార

125068907E

టి అన్నాడు. అప్పుడు వివేకానంద చెప్పాడు పెన్సిల్ కాదు స్వామి పెన్షన్ అన్నాడు. నీ భాష నీవు పెట్టుకో నా భాష నాదే నాకు పెన్సిలే. నీ భాష నేను అనుసరించ నక్కరలేదు. నాకొక హృదయముంది. నాకొక మనసుంది. నాకొక నోరుంది. నాకొక భావముంది. నా భావాన్ని నేను అనుసరిస్తాను నీకిష్టమైతే అనుసరించు లేకుంటే వెళ్ళు నాయొక్క యిది పెన్సిలే. అలాంటి అమాయకుడు పాపం. కానీ భగవంతుని చేరాలనే వివేకం అతనిలో చాలా వెల్లువగా పోతోంది. తెల్లవారి లేచినది మొదలు రాత్రి కన్ను మూసేంత వరకు కూడా ఎక్కడ కనబడతాడో కృష్ణుని ఆయొక్క కృష్ణుని దర్శనం కోసం కాచుకొని వుండే వాడు. వేచి వుండేవాడు. రాతి భూ డించి పండుకునేందుకు ముందుగా ఒక్క నిముషం అన్నివేపులా అటూ యిటూ చూసే వాడు. ఛీ! యీనాడు కూడా వ్యర్థం అయిపోయింది. ఈదిన మంతా వ్యర్థమై పోయింది. కృష్ణుడు కన్పించలేదు. అని నిరాశగా పవళించేవాడు. ఎన్నిరకములుగానో తాను కృష్ణుని పొందాలనే నిమిత్తమై అనేక రకములైన ప్రయత్నములు చేసేవాడు పాపం. ఇది కేవలం విచక్షణా జ్ఞానం లేకుండా శూన్యత్వంలోకి ప్రవేశిస్తున్నాడని అందరు అమరనాథుడు కూడా దూషించాడు. ఒకనాడు కృష్ణుడు రాధకు సమీపంగా వుంటాడుట కనుక నేనే రాధ నౌతానని మెత్తగా మధురనాథుని యింటికి వెళ్ళాడు. నాకు కొన్ని గాజులు, ఒక చీర కావాలి అన్నాడు. మధురనాథుడు దేవికి కట్టటానికేమో నని మంచి చీర యిచ్చిపంపాడు. తీసుకు వెళ్ళాడు. మధురానాథుడు రామకృష్ణునితో పదిగంటలకు ప్రసాదానికి వస్తానని చెప్పాడు తాను పోయి చీర కట్టుకున్నాడు. గాజులు వేసుకున్నాడు. ఆ కాంపౌండులో వున్న పూలమొక్కల నుంచి పూవులంతా కోసుకున్నాడు. మధురానాథుడు పదిగంటలకు ప్రవేశించాడు. చూచాడు ఎవరో స్త్రీలుంటున్నారని వెనుకకు వెళ్ళాడు. రామకృష్ణుడు లోపలికి వెళ్ళాడు. ఆ పూవులంతా కృష్ణునికి అలంకారం చేశాడు. ఆ విగ్రహాన్ని కృష్ణా అని ఆలింగనం చేసుకొని పాదాలపైన పడ్డాడు మైమరచి పోయాడు. నేను రాధను నీవు కృష్ణుడవు. రాధాకృష్ణ రాధాకృష్ణ అతను పిచ్చివాడు పాపం. ఒక చేతిలో మట్టి ఒక చేతిలో బంగారం తీసుకొని మట్టి బంగారు, మట్టి బంగారు రెండూ ఒక్కటే అనుకునేవాడు. అదే రీతిగా రాధాకృష్ణ రాధాకృష్ణ రెండూ ఒక్కటే అనే భావంతో తాను లీనమై పోయాడు. అది యీనాటి విజ్ఞానవంతులకు పిచ్చితనంగా వుంటుంది. హిస్టీరియాగా భావిస్తారు. వీరు ఏ భావం పొందినప్పటికి రామకృష్ణుడు ఆనందాన్ని అనుభవించాడు. మనకు కావలసింది అదే. ఎవరేమనుకుంటే యేమి? చావద్దు తేనేమి సత్రమైతేనేమి నిద్రవస్తే చాలురా అన్నారట. ఆ దివ్యత్వాన్ని పొందటమే మనకు కావాలి. అక్కడ విచక్షణా జ్ఞానం అక్కర లేదు. అక్కడ పని చెయ్యదు. తరువాత 11 గంటలకు మధురానాథుడు వచ్చారు. రామకృష్ణుడన్నీ విప్పివేసి ఆ ఆనందాన్ని అనుభవించి తిరిగి ముందుకు వెళ్ళాడు. మధురానాథా! పదిగంటలకు వస్తానని ఎందుకు రాలేదు అని రామకృష్ణుడు అడిగాడు. పది గంటలకు వచ్చాను రామకృష్ణా కాంపౌండు లోపల ఎవరో ఆడవారున్నారు. నేను వెళ్ళినా

125068908E

అన్నాడు. ఆనందించాడు. ఆడవారనుకున్నావా నీవు నిజంగా ఆడవారుగానే చూశావా అన్నాడు పిచ్చిపట్టిందా రామకృష్ణా! ఆడవారు ఆడవారుగానే వుంటారు. ఆడవారనుకొక మగవారను కుంటామా అన్నాడు. అవో! ఆడవారనుకున్నారా! నేను రాధ, రాధ అని అదేరీతిగా తన్మయత్వంలో మరచిపోయాడు. ఇలాంటి అమాయకత్వం లోపల దైవత్వమును పొందినవాడు రామకృష్ణుడు.

కాని తెనాలి రామకృష్ణుడు అలాంటి వాడు కాదు. అవసరాని బట్టి యుక్తిని ప్రవేశపెట్టాడు. ఒకనాడు ఆస్థానం లోపల రామకృష్ణునకు గొప్ప బహుమతి నందించాడు కృష్ణదేవరాయలు. ఆనాడు యీ రూపాయి నోట్లు, ఐదు రూపాయి నోట్లు పదిరూపాయి నోట్లు యివన్నీ లేవు. అంతా వెండి రూపాయలు. మూడు నాలుగు మూటలలో కట్టి బ్యాగులకు వేసి సిపాయిలచే రామకృష్ణుని వెంట పంపాడు. రూపాయలు ఆనాడు కొలత వేసేది ఎట్లా? ఒక పది పది రూపాయలు ఒకదానిపైన ఒకటి పెట్టేది. ఒకేటి మాత్రమే పెట్టేది. ఆ ఎత్తుకు అన్నీ సమకూర్చేది. ఒకవేళ ఎత్తుగా వుంటే సేట్లు తీసుకొని కొట్టేస్తే అన్నీ సమానంగా వచ్చేవి. ఇన్ని నూర్లు అనుకునేవాళ్లు ఎంచటానికి చాలా కష్టమవుతుంది. బియ్యము వలె మాదిరి రూపాయలు సంచులలో వేసి కట్టేవాళ్లు. ఈ మూటలు మూడింటిని తీసుకొని పోయేది దొంగలు చూచారు. ఇది చూచినవారు సరిగా అర్ధరాత్రి సమయము లోపల నిద్రపోతుంటే దొంగలు వచ్చి పడ్డారు. ఇంటిలో భార్యభర్తలు యిద్దరే వుంటుండేది. ముగ్గురు నలుగురు దొంగలొచ్చారు. ఎందుకంటే ఇన్ని మూటలున్నాయి కదా! మోసుకుపోటానికి. ఒక్కడు వాళ్లను యేరీతిగా పట్టగలడు. వారిని పట్టే విధానం యేమిటి? డబ్బు పోకుండా చూచుకొనే యుక్తి యేమిటి ఆలోచించాడు. దొంగలు దొంగలని అరిస్తే వారు మనమీద పడవచ్చు. మనలను బాధించవచ్చు. రామకృష్ణుడు దొంగలను చూచాడు. భార్యను లేపాడు. ఏమిటే నాకు వాంతి వచ్చేటట్టుగా వుంది. తక్షణం నీరు తీసుకురా అన్నాడు. దొంగలు వినాలని గట్టిగా చెప్పాడు. దొంగలను పట్టటానికి లేచాడనే భావము రాకూడదు. అతనికేదో కడుపులో తిప్పుతూవుంది అందుకే లేచాడనుకొని వాళ్లు అతను లేచేటప్పటికి దొడ్లో బావి దగ్గర ఒక కాకర చెట్టు వుండేది. కాకర చెట్టు బాగా దట్టంగా అల్లుకొని వున్నది. చాలా బాధగా వాంతి చేసుకునేటట్టుగా బావి దగ్గర కొచ్చాడు. దొంగలు యితను వచ్చేది చూచారు. కాకర పొదలోపల దూరుకున్నారు. వాళ్లు ఎక్కడ చేరినారో అది కూడా గమనిస్తూనే వున్నాడు. నోట్లో నీరు పోసుకోవటము వాంతి కొచ్చినట్టు బొళాబొళా వుందని పొదలలో వుండే వారిపైన ముఖాలలో వుమ్మివేయటం. ఈ విధంగా భార్య బావిలోంచి నీరు చేదటం, చేదిన నీరంతా నోట్లో పోసుకొంటం వారి ముఖాలపైన కొట్టటం. ఈ విధంగా అర్ధగంట సేపు కొట్టాడు భార్యకు కోపం వచ్చింది. వాంతి కొస్తే యిన్ని నీళ్లతో కడుక్కుంటారా! ఎందుకింత శ్రమ పెడుతున్నారు అని అన్నది. ఏమిటే నీకింత శ్రమ. కట్టుకున్న భార్యకే యింత శ్రమైతే

125068909E

కొత్తవారు వాళ్లు యింత జల్లుతుంటే ఎంతటి ఓపిగ్గా వున్నారు అన్నాడు. వారికి వుండిన ఓపిక నకు లేకపోయిందే అన్నాడు. కనుకున్నాడనుకొని వాళ్లు పరుగెత్తి పోయారు. ఈ విధంగా యుక్తి చేత యిలాంటి పరిస్థితులు సాధించుకోటానికి యోచించుకోవాలి. నిజమైన యుక్తి కూడను తప్పించుకోటానికి ఒక యోగమే. యోగమనేది మనకు ఆధ్యాత్మిక మార్గమంటే అభివృద్ధి అవుతుంది. ఆధ్యాత్మికము అత్యవసరము.

భగవద్విశ్వాసమనేది లేనిచో మనము ఏ కార్యాన్ని కూడ సాధించలేము కనుక భగవంతుని విసర్జించి కేవలము ప్రకృతిని మాత్రమే ఆశ్రయించటంవలన రావణుడు ఏ పరిస్థితి పొందాడో అదే విధంగా భగవంతుని విస్మరించిన వారికిదే ఫలితమవుతుంది. రాములనే పాదాలు పట్టుకొని ప్రార్థించి వుంటే యింక ఎన్నివిధాలుగా తాను అభివృద్ధిలోకి వచ్చేవాడో. ఇదే మాట చెప్పాడు విభీషణుడు. అన్నా ఏదో జరిగినది జరిగిపోయింది. ఇప్పటికైనా సీతను అప్పజెప్పి నీ యొక్క ప్రాణములు, యీలంకను దక్కించుకోమని చెప్పాడు. హనుమంతునికి కూడను సీత చక్కని ప్రబోధ చేసింది. ప్రకృతిని మాత్రమే నీవు కదిలించి మొదలించి తీసుకొని పోవటానికి ప్రయత్నించ వద్దు. అశోక వనములో హనుమంతుడు ప్రవేశించి ఆ సీత విలపించే బాధనంతా కనులార చూచి చాలా బాధపడ్డాడు. చెట్టునుంచి ఆమె పాదాల దగ్గర దూకాడు. తల్లీ నీవింక విలపించ నక్కరలేదు. నేను చాలా శక్తివంతుడను. నా వీపుపైన కూర్చుంటే శ్రీరామచంద్రుని దగ్గరకు మిమ్ముల చేరుస్తాను. అన్నాడు. అప్పుడామె యోచించింది. హనుమంతుడు రామ భక్తుడు. ఇంతటి భక్తుడుగా తాను నిరూపిస్తున్నాడు. కానీ యింకా పూర్తి రామతత్వాన్ని అర్థం చేసుకోలేదనుకుంది. నేను ప్రకృతిస్వరూపిణిని. సీత భూజాత. హనుమంతా! నీవు యీ విధంగా నన్ను తీసుకొనిపోయి ప్రపంచములో అపకీర్తి పాలు చేసే దానికంటె ఆ రామ లక్ష్మణులనే కూర్చోపెట్టుకొని తీసుకొని రాకూడదా. రాముని తీసుకొని ప్రకృతి దగ్గరకి రావాలిగాని ప్రకృతిని తీసుకొని రాముని దగ్గరకు పోవటమేమిటి? అన్నది. కనుకనే మనము పరమాత్ముని ప్రకృతి స్థాయికి లాగాలి. ప్రకృతి భావాలు పెట్టుకొని మనము పరమాత్ముని దగ్గరకు పోవటానికి వీలుకాదు. ఈనాడు ప్రకృతినుంచి పరమాత్మలోకి ప్రవేశిస్తున్నాము. ఇదే ముక్తి మార్గమని బోధించటం పొరపాటు. పరమాత్మనుంచి ప్రకృతిలోకి వచ్చాననే భావాన్ని నీవు అభివృద్ధి చేసుకో. పరమాత్మ భావమే నీకు లభ్యమౌతుంది. కనుకనే నేను అనేక పర్యాయములు చెప్తుంటాను. You may worship a picture as God but not God as a picture.

విద్యార్థులారా! కొంతమంది వుంటారు. ఈ కర్చీఫ్ భగవంతుడే అని పైకి పంపించు. ఈ మైక్ భగవంతుడే దీన్ని కూడా పైకి పంపించు. ఈ ఛైర్ కూడా భగవంతుడే దీన్ని కూడ పైకి పంపించు. ఇది సరియైన పద్ధతిగాని భగవంతుడే యీ కర్చీఫ్ భగవంతుడే యీ మైకు, భగవంతుడే యీ ఛైర్ అని మాత్రం క్రిందకు లాగవద్దు.

క్రింద వున్నదాన్ని పైకి పంపించు. జీవ తత్త్వములో వుండినదాన్ని పరమాత్మ తత్త్వంలోనికి ప్రవేశపెట్టు. ఇదే ఉత్తమమైన తత్త్వము. కానీ యీ సత్యాన్ని గుర్తించుకోలేక పోతున్నారు. మానవులు క్షణికమైన, అస్థిరమైన, అపవిత్రమైన ప్రకృతి తత్త్వంలో మునిగి మరింత మాలిన్యాన్ని పూసుకుంటున్నారు. ఇదీ సత్యమే అదీ సత్యమే. wrong truth to truth travel చేస్తున్నాము అనే భావము పెట్టుకో కూడదు. lesser truth to higher truth. రెండు truth లే. Truth is truth. సత్యము సత్యమే. సత్యమేవ జయతే. సత్యమే జయిస్తుంది. ఈ సత్యాన్ని చేపట్టిన వ్యక్తులు దివ్యత్వాన్ని చక్కగా అర్థం చేసుకోగలరుగాని బాహ్యమైన దానిలో అర్థం చేసుకోటానికి సాధ్యం కాదు.

ఆకారములు కొంచెం చిన్నవిగా పెద్దవిగా వుండవచ్చు. కాని భావ తత్త్వము ఒక్కటే అనే సత్యాన్ని గుర్తించండి. ఒక చిన్న zero వుండాది. ఇంకొకటి పెద్ద zero వుంటుండాది. దానికంటె పెద్ద zero వుంటుండాది. ఇంకా యీ బిల్డింగు అంత zero వుంటుండాది. ఈ జీరోల్లో పల దాని ఆకారములు చిన్నవి పెద్దవే గాని దాని వెల అంతా ఒక్కటే. zero is zero. కానీ దానికంతా విలువనిచ్చేవాడు ఒకడు. అతడే హీరో అతడే గాడ్. హీరోను వదలిపెట్టి జీరోకు యిస్తుంటే మన జీవితం జీరో అయిపోతుంది. ప్రాకృతమైన దాన్ని జీరోగానే మనకు బోధిస్తున్నాయి. భూమి ఎట్లా వుంది. జీరోగా వుంది. గుండుగా వుంది. సూర్యుడెట్లా వున్నాడు. జీరోగా వున్నాడు. గుండుగా వున్నాడు. moon ఎట్లా వుంది? అదికూడను జీరోగా వుంటుండాది. అన్నీ జీరోగా వుంటున్నప్పుడు మన జీవితం జీరో కాదా! కనుక ఈ ప్రకృతి అంతా కూడను జీరో. నాస్తి నాస్తి అని బోధిస్తుంటుండాది. అస్తి ఒక్కటే. అదే దైవత్వం. దైవమే మన ఆస్తిగా భావించుకుంటే యింక నాస్తి అనేది ఏనాడూ మన చెంత చేరదు.

విద్యార్థులారా! విద్యాప్రపత్తుల చేత దైవత్వాన్ని వశం చేసుకోటానికి ప్రయత్నించకండి. ప్రేమ ఒక్కటి చేత మాత్రమే దైవత్వాన్ని వశం చేసుకోటానికి వీలౌతుంది. దీనిని ఒక చిన్నకథ వుంటుండాది. ఒకానొక సమయంలో యమునా తీరంపైన విహరిస్తూ గోపికల ఆనందమును, గోపికల భావములను, గోపికల వుత్సాహమును గుర్తించి కృష్ణుడు తనలో తాను నవ్వుకుంటూ పోతున్నాడట. ఎంత చిత్తశుద్ధి కలిగినవారు గోపికలు. ఏ మాత్రం ఎవ్వరిని లెక్క చేయరు. వాళ్ళ హృదయాలంతా నా చిత్రముపైనే వాల్చుకుని పోయినాయి.

అత్తలు మొత్తుకున్న మరి భర్తలు కత్తులు నూరుచున్నను
రెత్తరు కోపగించరు రచ్చకెక్కరు భీతిల బోరు గోపికల్
పాత్రములందు చిత్తరువు బొమ్మల రీతిగ నుండినారు

అన్నాడు కృష్ణుడు. పుస్తకంలో కాగితముపైన ప్రింటు వేస్తే ఆ ప్రింటు, కాగితం రెండూ ఒక్కటి ఎట్లైపోతుందో అదే విధంగానే గోపికల చిత్తము భగవంతుని రూపము రెండూ

12506891IE

రెండూ ఒక్కటిగానే అయిపోయినాయి. ఇలాంటి పరమ భక్తురాలైన గోపికలు జగత్తులో ఎక్కడ కూడను కానరారు. వారి ఆనందాన్ని తలుచుకుంటూ తలుచుకుంటూ తనలోని ఆనందం బయట పడిపోయిందట. ఆనందానికి ఒక రూపమున్నది. కృష్ణుడు ఎక్కడో రాధ అక్కడ. రాధాకృష్ణులు ప్రకృతి పరమాత్మ స్వరూపులు. రాధ ప్రకృతి స్వరూపిణియే. రాధ ధార. ధరనే రాధ. కనుకనే ఆ ప్రకృతి తత్వమైన రాధ కృష్ణునికి సమీపములోనే వున్నది. ఆ కృష్ణుని ఆనందమనే ప్రేమను తాను లోపల చేర్చుకుందట. అప్పటినుండి కృష్ణునికి ఆనందమే లేదట. నా ఆనందమంతా రాధలో చేరిపోయిందని అప్పటినుండి ఇప్పటివరకు రాధ వెంటనే తిరుగుతున్నాడట, నా ఆనందాన్ని నాకిచ్చెయ్యాలని. కనుక నే భగవంతుని ప్రేమ తత్వాన్ని మనం అరగిస్తే భగవంతుడు నీ వెంట వస్తాడు. నీవు భగవంతుని వెంట పోనక్కర లేదు. అది సరియైన భక్తి. భగవంతుడు మన వెంట వచ్చేట్టు వుండాలి.

తల్లి కౌగిటికయ్యు తారాడి తారాడి ఎలుగెత్తి పసికూన ఏడ్చినట్లు
మందలో మరిగిన మాతకై లేదూడ అంబా అంబా అని అరచినట్లు
విభుని బాసిన కాంత విరహవేదన సోకి మూలమూలల దాగి మూల్గినట్లు

ఈ విధంగా భగవంతుని వియోగానికి తాళలేక భగవంతునిపై అని విధాల అర్పితము చేసి జీవించాలి. ఉద్ధవుడు ఇదే భక్తి అని ప్రబోధించాడు. ఇట్టి భక్తి లోకములో ఎట్టివారియందును నేను చూడలేదు, అనుభవించలేదు అంటున్నాడు.

విద్యార్థులారా! భక్తి ప్రవృత్తులంటే కేవలం భజన చేయటము పూజ చేయటము కాదు. ఇవన్నీ సత్కర్మల క్రింద చేరుతాయి కాని భక్తి క్రింద చేరదు. భగవంతుని ప్రేమ నిమిత్తమై మనము ప్రాకులాడాలి. ఆ విధంగానే మనము మన కర్తవ్యాలను నిర్వర్తించుకుంటూ మన చదువులనంతా కొనసాగించుకుంటూ మనం చక్కని స్థాయిలో ఉత్తీర్ణులౌతూ ఇవన్నీ కూడను ప్రాప్తమైన మార్గములు అయినప్పటికి ఈ మార్గములన్ని తిరిగి చేరే గమ్యం ఒక్కటే. 'నదీనాం సాగరో గతిః' అన్ని నదులు సాగరంలో చేరిపోయినట్లుగా అన్ని మార్గములు, అన్ని విద్యలు చేరి ఆధ్యాత్మిక విద్యలో లీనం కావటం. అందువల్లనే భగవద్గీత యందు ఆధ్యాత్మ విద్యా విద్యానాం అన్నారు. అదే నిజమైన విద్య.

విద్యార్థులారా! ప్రతి దినము యీ విధంగా ప్రబోధించటం చేత మీకు శ్రమ కలిగిస్తున్నానేమో! కనుక రేపటి నుంచి యీ ప్రసంగాలు మానివేస్తాం. అందరూ అంగీకరించినట్టే. ఇంకొకటి విద్యార్థులంతా చక్కగా గమనించవలసింది. హయ్యర్ సెకండరీ స్కూలు బాయిస్, ప్రైమరీ స్కూలు బాయిస్ హృదయపూర్వకంగా వారి ఆశయాలు, వారి భావాలు, వారి పద్యకాలు, వారి భక్తి ప్రపత్తులు ఎంత చక్కగా ఆనందిస్తున్నారో మీరు చక్కగా యోచన చేసుకోండి. చిన్న పిల్లల హృదయం నుంచి చక్కగా మధుర

125068912E

మైన రీతిగా నిర్మల నిశ్చల భావములతో పలుకులు వస్తున్నాయి. దానికి దీనికి వ్యత్యాసం
కనబడుతూ వుంటున్నాది. అది art ఇది heart. వారి heart నుండి వస్తుండాది.
శ్రీకాంత్ ఆ చిన్న పిల్లవాడు మనసును కరగించి, హృదయాన్ని మురిపించి ప్రేమను
కరగింప జేసాడు. భక్తిప్రపత్తులు కూడా అంతే. అతను పాటపాడు తున్నప్పుడు ఎవ
రినీ చూడ లేదు. నేత్రములు మూసి హృదయపూర్వకంగా పాడినాడు. సంగీత శాస్త్రములో
ప్రవీణుడనేది నిరూపిస్తూ వచ్చాడు. కర్ణాటక మ్యూజిక్ తెలుసు. హిందూస్థానీ మ్యూజిక్
తెలుసు, తమిళ్ పాటలు తెలుసు. అన్నీ తెలిసిన పిల్లవాడు. చిన్న పిల్లలుగా దినమున
కొక్కటైనా మనం తయారైతే ఎంతో అదృష్టవంతులమని జీసస్ పూర్వం చెప్పినాడు.
చిన్న పిల్లలకు యేమాత్రము అది యిది భేద భావము ఉండదు. వాళ్ళకు నిర్మలమైన నిశ్చల
మైన భావము వుంటుంది. ఏ రాగ ద్వేషాలుగాని, ఏ మంచి చెడ్డలైనాగాని తారతమ్యము
వారికి తెలియదు. అలాంటి వాడే రామకృష్ణ పరమహంస. ప్రాకృతమైన విషయాలలో
మన తెలివితేటలు పెరుగుతున్నాయి. ప్రతి దానికి enquiry. ఇది right or wrong
ఇది good or bad. దీనిలో కూర్చుంటాము. ఇది కేవలం ప్రాకృతమైన గుణము. ఈ
ప్రాకృతానికి రజోగుణము ప్రధానమైనది. రజోగుణానికి సందేహం అత్యవసరం. సందేహ
మునే రజోగుణమంటారు. కాని నిత్యసత్యమైన భగవత్తత్వాన్ని గుర్తించు కోవాలనుకుంటె
నిస్సందేహము నిర్మల భావము, నిస్వార్థ ప్రేమ వుండాలి. అలాంటి పిల్లలలో యీవిధమై
న పవిత్రమైన భావాలనంతా అందించుకుంటే మన హృదయాలు కూడను చక్కగా
చేరిపోవాలి. విద్యార్థులారా! క్రమక్రమేణా మీ హృదయాలలో కట్టుకున్న కరుడును
తీసివేసి ప్రేమతత్వాన్ని పెంచుకోండి. అనవసరంగా దేశదేశముల వార్తలంతా తలలో
చేర్చుకునే బదులు మీ హృదయములలో ప్రేమ తత్వాన్ని పెంచుకోండి.